తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం,27.06.2024 పేజీలు : 08
Follow :

# డ్రగ్స్‌ని అంతమొందిద్దాం

**అది అందరి బాధ్యత.. డ్రగ్స్‌ని తరిమికొట్టేందుకు అందరం చేతులు కలుపుదాం: సీపీ శ్రీనివాస్**




**గోదావరిఖని(జనంసాక్షి):** మాదక ద్రవ్యాల నిర్మూలనే ప్రధాన లక్ష్యమని రామగుండము పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. యువత, విద్యార్థులు డ్రగ్స్‌కు అల వాటు పడకుండా అవగాహన పెంపొందించే దిశగా అంత ర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గోదావ రిఖని పట్టణంలోని మున్సిపల్ జం క్షన్ నుండి గాంధి చౌరస్తా వరకు గోదావరి ఖని వన్ టౌన్ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అట్టి ర్యాలీకి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ర్యాలి ప్రారంబించి ప్రజలు ,విద్యార్థిని విద్యార్థులతో కలిసి పట్టణ ప్రధాన రహదారి వెంబడి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ యువత తమ శక్తియుక్తులను డ్రగ్స్ మాయలో పడి వృథా చేసుకోకూడదని ఒక్కసారి డ్రగ్స్ వాడినా అది వ్యసనంగా మారే ప్రమాదం ఉందన్నారు. సినిమాల్లో మాదకద్రవ్యాల వినియోగం అనేది యువత మనస్సులపై ప్రభావం చూపుతుంది. గంజాయి, డ్రగ్స్ వినియోగం ఒక సోషల్ స్టేటస్, ఫ్యాషన్ గా బావిస్తున్నారు ప్రస్తుతం యువత. విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, అందమైన జీవితాన్ని గడపాలని అన్నారు. యువత, విద్యార్థులు డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. స్నేహితులు, దగ్గరివారు ఎవరైనా మత్తుపదార్థాలకు అలవాటు పడితె వెంటనే దూరంగా ఉండేలా కృషి చేయడం మన బాధ్యత అన్నారు. గంజాయి సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయి. ఆత్మహత్య ఆలోచనలు సైతం కలగడం, వ్యక్తులు తమను తాము గాయపరచుకోవడంతో పాటు ఇతరులపై దాడులు, హత్యలు, దొంగతనాల వంటి నేరాలకు పాల్పడే ప్రమాదం ఉంది. మాదక ద్రవ్యాలను అరికట్టడంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ప్రధానంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు వింటూ ఉన్నత స్థానంలో స్థిరపడాలన్నారు. స్కూల్స్, కళాశాలలు, ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ సేవిస్తున్నా, విక్రయిస్తున్నా ఆ సమాచారం తమకు అందిస్తే చర్యలు తీసుకుంటామని, సమాచారం అందించిన వారి

మిగతా 2లో..

## మంత్రి పొన్నంపై ఆరోపణలుచేసే స్థాయి
# కౌశిక్‌రెడ్డికి లేదు

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,**
**మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకారపు భాస్కర్ రెడ్డి**



**కరీంనగర్ బ్యూరో, జూన్ 26 (జనంసాక్షి) :** మంత్రి పొన్నం ప్రభాకర్ పై ఆరోపణలు చేసే స్థాయి కౌశిక్ రెడ్డి కి లేదని కరీంనగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి అన్నారు. బుధవారం నగరం లోని ప్రెస్ భవన్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ... హుజురాబాద్ ఎంఎల్ఏ పాడి కౌశిక్ రెడ్డి మంత్రి పొన్నం పై నిరాధార ఆరోపణలు చేస్తున్నాడని ఆధారాలు ఉంటే చూపాలని మంత్రి ఇప్పటికే అన్నారని గుర్తు చేశారు. ఫ్లై ఆష్ ఉచితంగానే రవాణా విషయమై ఇప్పటికే ఎన్టీపీసీ సంస్థ ప్రతినిధులు వివరణ ఇచ్చారని , ఇందులో మంత్రి పొన్నం ప్రభాకర్ పాత్ర లేదని స్పష్టం చేసారని పేర్కొన్నారు. ఆనాటి నుండి ఈనాటి వరకు ఎన్నో పదవులు నిర్వర్తించిన కూడా మచ్చ లేని

మిగతా 2లో..

# మానసిక వికలాంగులకు ఉపాధి

**తబితా బాలల సంరక్షణ కేంద్రం, మనో చైతన్య మానసిక దివ్యాంగుల వృత్తివిద్య శిక్షణ ఉపాధి కేంద్రాన్ని..**
**సందర్శించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష..**



గోదావరిఖని, జూన్ 26, (జనంసాక్షి) :రామగుండం లో ఉన్న తబితా బాలల సంరక్షణ కేంద్రం , మనో చైతన్య మానసిక దివ్యాంగుల వృత్తివిద్య శిక్షణ ఉపాధి కేంద్రాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం సందర్శించారు. తబితా బాలల సంరక్షణ కేంద్రంలోని పిల్లలతో ముచ్చటించిన కలెక్టర్ వారు ఏం చదువుతున్నారు, పాఠశాలలో ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు అందించారా వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించిన కలెక్టర్ బాలల సంరక్షణ కేంద్రం నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.అనంతరం మనో చైతన్య మానసిక వికలాంగుల వృత్తి విద్యా శిక్షణ ఉపాధి కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడ మానసిక దివ్యాంగులకు అందిస్తున్న శిక్షణను పరిశీలించారు. స్వీట్ బాక్స్‌లు, టిఫిన్ ప్లేట్, ఫైల్ ప్యాడ్, క్లిప్ ఫైల్స్, పోస్టల్ కవర్లు, అరటి ఆకులు, నోట్ బుక్స్ తయారీ, వివిధ పనుల గురించి

మిగతా 2లో..

# కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**జగిత్యాల బ్యూరో(జనంసాక్షి):** బుధవారం రాయికల్ మండలంలోని అల్లిపూర్ గ్రామ పంచాయతీని, అంగన్ వాడి సెంటర్ ను, పాఠశాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతి ద్వారా పంపిణీ మందులు దేనికోసం ఇస్తున్నారు, ఇక్కడ ఎంత మంది పేషెంట్లు ఉన్నారు, బి. పి, షుగర్ వ్యాధి ఉన్నవారికి మందులు పంపిణీ చేస్తున్నారా, వారికి సంబంధించిన టెస్టులు నిర్వహిస్తున్నారా లేదా అని పల్లె డాక్టర్ ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీలలో రికార్డుల నమోదు సరిగా ఉన్నాయా లేదా అని రికార్డులను పరిశీలించారు. హరిత హారంలో భాగంగా నర్సరీ మొక్కలను కలెక్టర్ పరిశీలించి ఎన్ని మొక్కలు ఉన్నాయి, ఏ మొక్కలు ఎక్కువగా పంపిణీ జరుగుతుంది, ఇంట్లో పెంచుకునే మొక్కలు ఏమేమి ఉన్నాయి అని అడిగారు. మొక్కలకు నీరు పోసి సంరక్షించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అంగన్ వాడి సెంటర్ ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. పిల్లలకు సంబంధించిన రిజిస్టర్ నమోదు చేస్తున్నారా లేదా అని పరిశీలించారు. 0-6 సంవత్సరాల వయస్సు గల పిల్లలు ఎంతమంది ఉన్నారు, వారు రోజు

మిగతా 2లో..





## కలెక్టర్ ఆదేశాలతో ఇసుక రవాణాకు
# అడ్డుకట్ట

**ముస్తాబాద్ (జనంసాక్షి):** మండలంలో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా ఆగడాల పై జనం సాక్షి కథనానికి జిల్లా కలెక్టర్ స్పందన మండలంలోని మానేరు పరివాహక గ్రామాల్లో రామలక్ష్మ పల్లె, కొండాపూర్ గ్రామంలో ఇసుక ట్రాక్టర్లు వెళ్లకుండా రహదారుల కు అడ్డంగా కందకాలు తీయించారు. ముస్తాబాద్ మండల తాసిల్దార్ సురేష్ ఆధ్వర్యంలో కందకాలు తవ్వించారు, ఇసుక మాఫియా రెచ్చిపోయి ఒక కానిస్టేబుల్ హతమార్చే విధంగా వ్యవహరించిన వ్యవహారాన్ని సీరియస్ గా తీసుకున్న కలెక్టర్ మానేరు వాగు పరిసరాల గ్రామాల నుండి అక్రమ

మిగతా 2లో..

# మాదక ద్రవ్యాలతో చేటు

**అలవాటు పడితే జీవితం వ్యర్థం:ఎస్పీ సింధు శర్మ**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే జీవితం నాశనం అవుతుందని జిల్లా ఎస్పీ సింధు శర్మ అన్నారు. కామారెడ్డి పట్టణంలోని సందీపని జూనియర్ కళాశాల వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా ఎస్పీ సింధు శర్మ జండా ఊపి ప్రారంభించారు. కొత్త బస్టాండ్ నుంచి ర్యాలీ నిజాంసాగర్ చౌరస్తా వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిసలు కావద్దని సూచించారు. విద్యార్థులు ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. డ్రగ్స్ కు అలవాటు పడితే విద్యార్థులకు భవిష్యత్తు ఉండదని తెలిపారు. ఎవరైనా మాదకద్రవ్యాలు స్వీకరించిన, రవాణా చేసిన, విక్రయాలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఇందుప్రియ మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు. చెడు అలవాట్లకు బానిసలు కాకుండా వారిపై తల్లిదండ్రులు, అధ్యాపకులు దృష్టి సారించాలని చెప్పారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. మదకద్రవ్యాలను నియంత్రణ,

మిగతా 2లో..



# మంత్రి పొన్నం ఎదుగుదలను ఓర్వలేకే..

**కౌశిక్ రెడ్డి అసత్యపు ఆరోపణలు**

**ఎన్ఎస్ యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ యాదవ్**



**హుజూరాబాద్ (జనంసాక్షి):**ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించకుండా మంత్రి పొన్నం ప్రభాకర్ పై ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ ఇక్కడి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఎన్ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గండు ప్రశాంత్ యాదవ్ అన్నారు. బుధవారం ప్రశాంత్ యాదవ్ మాట్లాడుతూ... గత 15 రోజులుగా ఫ్లైయాష్ స్కాం అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్పై నిరాధారణ ఆరోపణలు చేస్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని చూసి సొంత పార్టీ నేతలు, ప్రజలు నవ్వుకుంటున్నారని, ఆయన తీరు చూసి సిగ్గుతో తలదించుకుంటున్నారని అన్నారు. స్వయంగా లారీల సంస్థ ఓనర్లు వీడియోలు పెట్టి మా పొట్ట కొట్టకండి, మాకు వచ్చే కనీస ఆదాయాన్ని దెబ్బ తీయకండి అని బాధతో చెప్తున్న ఇబ్బందులు పెట్టడం సరికాదన్నారు. ఫ్లైయాష్ కి వే బిల్ ఉండదనే కనీస పరిజ్ఞానం లేని మాటలు మాట్లాడుతూ నిరాధారమైన ఆరోపణలను కేవలం తన పబ్లిసిటీ కోసమే చేస్తున్నారని విమర్శించారు. ఎన్ఎస్ యు ఐ నుండి రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టిన పొన్నం ప్రభాకర్ ఎంపీగా పార్లమెంట్లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాటం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా ప్రజల కోసం పని చేస్తున్న మచ్చలేని నాయకుడు పొన్నం ప్రభాకర్ ఎదుగుదలను ఓర్వలేకనే కుట్రపూరితమైన ఆరోపణలు చేస్తున్నారని ఖండించారు. ఇప్పటి కైనా మంత్రి పొన్నం ప్రభాకర్ పై ఆధారాలు లేని ఆరోపణలు చేయడం మానుకొని హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధిపై, ప్రజల సంక్షేమం కోసం పని చేయాలని హెచ్చరించారు.

# గోసంబస్తీ పాఠశాల సమస్యల పరిష్కరించాలని వినతి

బోధన్, జూన్ 26 ( జనంసాక్షి ) : బోధన్ పట్టణం పదవ వార్డు గోసంబస్తీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బోధన్ ఆర్డీవో కు గంగాధర్ గౌడ్ ఫిర్యాదు చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద ప్రభుత్వ పాఠశాలలసమస్యల పరిష్కరించాలని నిధులుమంజూరు అయినాయన్నారు. మంజూరైననిధులతో కొన్నిపనులు చేయడంజరిగిందని అయితే మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించడం కోసం పాఠశాలలో స్థలం కొరతఉంది కానీ అదే పాఠశాలలో శిథిలమైన భవనంఉంది దానిని కూల్చివేసి ఆస్థలంలో మరుగుదొడ్లు మూత్రశాలలు నిర్మించవచ్చుకానీ విద్యాశాఖ అధికారులు మున్సిపల్ అధికారులు ఒకరిపై ఒకరుదాటవేసే ధోరణిని అవలంబిస్తూ సమస్య పరిష్కారం చేయడంలేదన్నారు. మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వచ్చేవర్షాకాలం సీజన్ కాబట్టి భవనం కూలిపోతే విద్యార్థులు ప్రమాదానికి గురయ్యే పరిస్థితులు ఏర్పడతాయని కావున శిథిలమైన భవనాన్నితొలగించి అమ్మఆదర్శ పాఠశాలకింద. మంజూరైననిధులతో మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించాలని కోరారు. లేనిపక్షంలో మంజూరైన నిధులు వెనక్కి వెళ్లే పరిస్థితి ఉన్నది కావున ఆర్డీవో ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు.



# వేములవాడ ఆలయ అభివృద్ధికి వెలిచాల భారీ విరాళం

**రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందినట్టు ఆలయ కమిటీ రసీదు.**

**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి):**దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ రాజన్న ఆలయానికి కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు రూ.10 లక్షలు విరాళం అందించారు. కరీంనగర్ పార్లమెంటు ఎన్నికల సమయంలో ఆలయ అభివృద్ధికి తోడ్పడతానని ప్రకటించిన రాజేందర్ రావు అప్పుడు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎంత మొత్తం సహాయం చేస్తాననే విషయాన్ని వెల్లడించలేకపోయారు. ప్రస్తుతం ఎన్నికలు పూర్తయి, తాను ఓటమికి గురైనప్పటికీ ఇచ్చిన మాట ప్రకారం ఆలయ అభి



వృద్ధి కొరకు రూ.10 లక్షలు అందజేశారు. తన భార్య వెలిచాల రేఖ పేరుతో ఈ మొ త్తాన్ని చెక్కు రూపంలో ఆలయ కమిటీకి అంద జేయగా బ్యాంకు నుండి రూ.10 లక్షలు స్వీకరించిన ఆలయ కమిటీ నిర్వాహకులు రా జేందర్ రావుకు నగదు ముట్టినట్టు రసీదును పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గెలుపోటములు సహజమని, కరీంనగర్ జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని, ముఖ్యంగా ప్రసాద్ స్కీం ద్వారా పార్లమెంట్ పరిధిలోని ఆలయాల అభివృద్ధి పై దృష్టి సారించాలని ఎంపీ, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని కోరారు. కరీంనగర్ ప్రజలు సుభిక్షంగా ఉండాలని వేములవాడ రాజన్నను వారు ప్రార్థించారు.

## డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

ఆర్మూర్,జూన్ 26 (జనంసాక్షి):అంతర్జాతీయ మాదక దవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆర్మూర్ పట్టణంలో ఏసిపి బస్వ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని మామిడిపల్లి చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు డ్రగ్స్ ను నిర్మూలించాలంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. యువత మత్తుకు బానిస కాకూడదేనే ఉద్దేశంతో అవగాహన కల్పించేందుకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించినట్లు ఏసిపి తెలిపారు.గంజాయి, మత్తు



పదార్థాలపై ఏదైనా సమాచారం ఉంటే అందించాలని ప్రజలను కోరారు. వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. డ్రగ్స్ ను నిర్మూలించే క్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్ రెడ్డి, ఎస్సై లు గంగాధర్, అశోక్, అంజమ్మ , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజేపీ, కాంగ్రెస్ రెండు రిజర్వేషన్లను

# రాజ్యాంగానికి వ్యతిరేకమే

**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ నిషాని రామచంద్రం**

**కరీంనగర్ బ్యూరో, జూన్ 26 (జనంసాక్షి) :** బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీ లు భారత రాజ్యాంగానికి వ్యతిరేకం అని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు. బుధవారం రోజు కరీంనగర్ జిల్లా కేంద్రం లో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు దొడ్డే శ్రీనివాస్ అధ్యక్షతన రిజర్వేషన్ ల పితామహుడు ఛత్రపతి రాజర్శి సాహు మహారాజ్ 150 వ జయంతి సభ కి ముఖ్య అతిథి గా హాజరై అయన చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అందరూ నాయకులు ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... అనగారిన కులాల రాజ్యాధికార ఆకాంక్షాలకు అంకురార్పణ చేసిన గొప్ప చక్రవర్తి రాజర్శి ఛత్రపతి సాహుమహారాజ్ కొలహాపూర్ ఆస్థానానికి 1894 లో అయన చక్రవర్తి



అయ్యారు. 1902 లో తన రాజ్యంలో అనగారిన కులాలకు భాగస్వామ్యం కల్పించేందుకు అలోచించి 50% రిజర్వేషన్ లు కల్పించారన్నారు బహుజనులు, అగ్రకుల నిరుపేదలు అందరూ బహుజన ఉద్యమం ను బలోపేతం చేయాలనీ అయన పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో రాష్ట్ర కమిటీ సభ్యులు మాతంగి అశోక్, జిల్లా ఇంచార్జ్ లు మంద బాలయ్య, కళ్లేపల్లి రాజేందర్, జిల్లా ఉపాధ్యాక్షులు ఏనుగుల లింగయ్య, జిల్లా కోశాధికారి గిన్నారపు మహేందర్, జిల్లా కార్యదర్శి లు పల్లె ప్రశాంత్ గౌడ్, మానకొండూర్ అసెంబ్లీ అధ్యక్షులు మాతంగి తిరుపతి, హుజురాబాద్ అసెంబ్లీ అధ్యక్షులు మంద సమ్మయ్య, సుమలత, ప్రియదర్శిని, రజిత తదితరులు పాల్గొన్నారు.

# ఏక్ పెడ్ మా కా నామ్ అమ్మ పేరిట ఒక మొక్క

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 26 (జనంసాక్షి)శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఏక్ పెడ్ మా కా నామ్ - అమ్మ పేరిట ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా ఏబీవీపీ, కార్యకర్తలకు బుధవారం మొక్కల పంపిణీ కార్యక్రమంలో భాగంగా బీజేపీ జిల్లా కార్యాలయంలో మొక్కలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఏక్ పేడ్ మా కే నామ్ ప్రచార ఉద్యమాన్ని ప్రారంభించారని, నరేంద్ర మోదీ దిల్లీ లోని బుద్ధ జయంతి పార్కు లో ఒక రావి మొక్క ను



నాటారనీ అదే విధంగా శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఏక్ పెడ్ మా కా నామ్ - అమ్మ పేరిట ఒక మొక్క కార్యక్రమం పేరిట దేశ వ్యాప్తంగా దేశ వ్యాప్తంగా ప్రతి బీజేపీ కార్యకర్త ఒక మొక్క నాటాలని పార్టీ సూచించిందని అన్నారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు విపుల్, అసెంబ్లీ కన్వీనర్ కుంటా లక్ష్మరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు భరత్, కౌన్సిలర్ నరేందర్, నాయకులు వేణు, రమణ, నక్కరాజు, రాజగోపాల్, ప్రవీణ్, అంబరీష్, సంతోష్ గౌడ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి పొన్నంపై ఆరోపణలు చేసే స్థాయి కౌశిక్‌రెడ్డికి లేదు

నాయకుడు పొన్నం అని అలాంటి వ్యక్తికి మంత్రి పదవి వస్తె ఓర్వలేక కౌశిక్ రెడ్డి ఆరోపణలు చేసున్నాడని తెలిపారు. తాను గెలిస్తే విజయ యాత్ర లేకుంటే భార్య పిల్లలతో శవ యాత్ర చేస్తా అని గెలిచిన గెలుపు పై కౌశిక్ రెడ్డి ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. హుజురాబాద్ నియోజక వర్గంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని ముందు వాటి పై దృష్టి పెట్టాలని హితవు పలికారు. తాను రాజకీయంగా ఎదగడానికి మంత్రి పై నిరాధారమైన ఆరోపణ లు చేస్తున్నాడని, ఇక పై ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని ఘాటుగా హెచ్చరించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మూల రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వాసాల రవీందర్, మాజీ నగర మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎంఏ కరీం, జిల్లా ఉపాధ్యక్షులు బి.ఐలయ్య, కరీంనగర్ మండల కార్యదర్శి ఓజ్జాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### మానసిక వికలాంగులకు ఉపాధి

మానసిక దివ్యాంగులకు శిక్షణ అందించి, వారికి ఉపాధి కల్పించడం జరుగుతుందని అధికారులు కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్శనలో జిల్లా కలెక్టర్ వెంట ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ స్వర్ణలత,మనో చైతన్య మానసిక వికలాంగుల కేంద్రం ప్రెసిడెంట్ డి.కృష్ణకుమార్, సిడిపిఓ స్వరూపరాణి, తబితా అనాధాశ్రమం సిసి ఆర్గనైజర్ వీరేందర్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### కలెక్టర్ ఆదేశాలతో ఇసుక రవాణాకు అడ్డుకట్ట

మార్గాలకు చెక్ పెట్టేందుకు మండల అధికారులను ఆదేశించారు ముస్తాబాద్ మండలం నామాపూర్ మేళ్లచెరువు లో కానిస్టేబుల్ ను హతమార్చేందుకు, ఇసుక మాఫియా వ్యవహరించిన తీరును తీవ్రంగా పరిగణించి కలెక్టర్ అక్రమ ఇసుకను అడ్డుకట్ట వేసేందుకు మండల అధికారులను ఆదేశించారు, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారము మానేరు వాగులోకి ట్రాక్టర్లు వెళ్లే మార్గాలను జెసిబి లు పెట్టి అడ్డుకట్ట వేశారు,దానిలో భాగంగా రామలక్షణ పల్లె కొండాపూర్ గ్రామాల్లో మానేరు వాగులకు వెళ్లే ట్రాక్టర్ దారులను జెసిబిలు తో కందకాలు తీయించి మూసివేశారు కలెక్టర్ ఆదేశాలను ఎవరన్నా బికదర్ చేసి అక్రమంగా అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే వారి పైన ట్రాక్టర్ యజమానులపై చట్టరీత్యా చర్యలు తీసుకొని కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు

# మాదక ద్రవ్యాలతో చేటు

వాటి వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరించారు. డి.ఎస్.పి నాగేశ్వర్, సిఐలు చంద్రశేఖర్ రెడ్డి, రామన్, మిషన్ పరివర్తన కమ్యూనిటీ ఎడ్యుకేటర్స్ మోసర్ల శ్రీకాంత్ రెడ్డి, సుమన్, ఎక్సైజ్, అధికారులు, ఎస్సైలు, స్వచ్ఛందసంస్థలప్రతినిధులు,అధ్యాపకులు పాల్గొన్నారు.

### కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ

వస్తున్నారా అని వారి అటెండెన్స్ వివరాలను కలెక్టర్ చెక్ చేశారు. రోజు వారికి ఇచ్చే ఆహార మెనూను, వయస్సుకు తగ్గట్టుగా పొడవు, బరువు ఉన్నారా, వారికి దేనికి సంబంధించిన ప్రోటీన్స్ ఆహారం ఇస్తున్నారు, బరువు తక్కువగా ఉన్న వారికి బాలామృతం ఇస్తున్నారా లేదా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా రాయికల్ మున్సిపాలిటీలో డ్రైనేజి వ్యవస్థను, చెరువులను కలెక్టర్ పరిశీలించారు. ముంపు ప్రాంతాలలో గల చెరువును కలెక్టర్ పరిశీలించారు. వర్షాకాలంను దృష్టిలో ఉంచుకుని నీటి నిల్వలు ఉండకుండా, ఇండ్లలోకి నీరు వెళ్ళకుండా నీటిని దారి మళ్లించి పెద్ద డ్రైనేజిని నిర్మించడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. బోర్నపల్లిలో ఇసుక డంపును కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు.కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, డిప్యూటీ సి.ఈ.ఓ. రఘువరన్, ఎమ్మార్వో మహమ్మద్ ఖయ్యూం, ఎంపీడీఓ, ఎం.పి.ఓ, వివిధ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌ను అంతమొందిద్దాం

వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. గంజాయి అక్రమ రవాణా ,సరఫరా ,విక్రియంచే వారిపై కేసులు నమోదు చేసి జైలు కు పంపడం జరుగుతుందని ఒక్కసారి కేసు నమోదు ఐనట్లయితే ఎలాంటి ఉద్యోగ అవకాశాలు రాక భవిష్యత్తు నాశనం అయి ఇబ్బంది పడవలసి వస్తుంది అని సూచించారు.గోదావరిఖని ఏసిపి ఎం రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, రామగుండం ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, రామగుండం సీఐ అజయ్ బాబు, గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ లింగమూర్తి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, గోదావరిఖని వన్ టౌన్ ఎస్సైలు శ్రీనివాస్, వెంకటేష్, సుగుణాకర్, రామగుండం ఎస్ఐ సతీష్, అంతర్గం ఎస్ఐ వెంకట్ లు, డాక్టర్ లక్ష్మి వాణి, ప్రజా ప్రతినిధులు, లైన్స్ క్లబ్ సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు, ఎన్ సీ సీ క్యాడేట్స్, యువత,స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు




**సుల్తానాబాద్,జూన్ 26(జనంసాక్షి) :** సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధికి సుమారు 11 కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం చేయబోతున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు.బుధవారం సుల్తానాబాద్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో (డిడియూపిఎస్పి ) 25 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన ఏడు షాపింగ్ సెట్టర్స్ కాంప్లెక్స్ ను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రారంభించారు.ఈ సందర్భంగా విచ్చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావును పలువురు ఘనంగా సన్మానించారు. అనంతరం షాపింగ్ కాంప్లెక్స్ ను ఆయన ప్రారంభించారు.ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూఇందులో భాగంగా ఇంటి గ్రేటెడ్ గురుకులాలను నెలకొల్పడం జరుగుతోందని, పైలెట్ ప్రాజెక్టుగా కొడంగల్, మధిర నియోజకవర్గాలలో నెలకొల్పడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని చెప్పారు. ఇందుకోసం 10వేల టీచర్ పోస్టులను భర్తీ చేయడానికి నిర్ణయించినట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతి పాఠశాల లో మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడమే కాకుండా, భవనాల రిపేర్లను కూడా చేపట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మినుపాల స్వరూప రాణి ప్రకాష్ రావు, ఎంపీపీ, బాలాజీ రావు,మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ, ఎంపీడీవో దివ్యదర్శన రావు, తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు దన్ నాయక్ దామోదర్ రావు, అంతటి అన్నయ్య గౌడ్,ఎంపిటిసిలు ఫకీర్ యాదవ్, శీలం శంకర్ పులి అనూష, ఎంపిటిసి సభ్యులు మండల రమేష్, గడ్డం రాజమణి మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల చిలుక సతీష్, మున్సిపల్అధ్యక్షులు, వెగోళం అబ్బయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగిల్ విండో చైర్మన్ కేడీసీసీ జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్, తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మాదక ద్రవ్యాలకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

## ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి




**ఎడపల్లి, జూన్ 26 ( జనంసాక్షి ) :** విద్యార్థులు మాదకద్రవ్యాలకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ మత్తు పదార్థాల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల నుండి గాంధీ చౌరస్తా వరకు విద్యార్థినీ విద్యార్థులచే అవగాహన ర్యాలీ చేపట్టారు, గాంధీ చౌరస్తాలో మనహారం నిర్వహించిన అనంతరం పాఠశాలలో విద్యార్థులచే ప్రతిజ్ఞ నిర్వహించారు, కార్యక్రమంలో పాల్గొన్న ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి మాట్లాడుతూ, జిల్లా కమిషనర్ ఆదేశాల మేరకు బోధన్ ఎసిపి శ్రీనివాస్ సూచనలతో బోధన్ రూరల్ సీఐ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని ఎస్సై సూచించారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు, చెడు వ్యసనాలకు లోను కాకుండా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, దేశానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జోసఫ్, పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది భీంరావ్, లాల్ జి, సాయికుమార్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు

# నూతన పిఆర్సి లో కనీసవేతనం.26,000 రూపాయలు నిర్ణయించాలి

## కలెక్టరేట్ వద్ద మున్సిపల్ కార్మికుల ధర్నా



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 26 (జనం సాక్షి)** నూతన పిఆర్సి లో కనీసవేతనం 26,000 నిర్ణయంచాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో కామారెడ్డి కలెక్టరేట్ ముందు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కన్వీన చంద్రశేఖర్ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కందారపు రాజనర్సు, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్ల మున్సిపాలిటీలలో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్, ఎస్ఎంఆర్. ఫిక్స్ పే తదితర పద్ధతుల్లో ఉద్యోగులు, కార్మకులు పని చేస్తున్నారని. పట్టణాలలో, నగరాలలో ప్రజల ఆరోగ్యం పట్ల నిరంతరం శ్రమిస్తున్నా మున్సిపల్ సిబ్బంది అడుగడుగునా విపక్షతకు గురౌతుంన్నారన్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించబోయే 2వ పిఆర్సిలో కనీస వేతనం రూ.26,000 వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు.జీఓఆర్టి నెం.60, 63 లలో నిర్ణయించిన విధంగా కేటగిరీల వారీ వేతనాలను అమలు చేయాలన్నారు. జీఓఆర్టి నెం. 1037లో ప్రతిపాదించిన మున్సిపాల్టీలలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సేవలను థర్డ్ పార్టీకి అప్పజెప్పాలనే నిర్ణయాలను ఉపసంహరించుకోవాలి. ప్రస్తుతం పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, ఎన్ఎంఆర్, ఫిక్స్-పే కార్మికులను పర్మినెంట్ చేయాలని అన్నారు.ఆంధ్రప్రదేశ్ లో మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్నట్లుగానే తెలంగాణాలో కూడా 21,000 రూపాయల వేతనం చెల్లించాలని, కొత్తగా నియవింంచుకున్న కార్మికులకు పాత కార్మికులతో సమానంగా వేతనాలు చెల్లించాలన్నారు. ప్రమాదాల్లో మరణిస్తున్న కార్మికులకు రూ.25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలని, దహన సంస్కారాలకు రూ.30,000 రూపాయలు ఇవ్వాలన్నారు. వయస్సు మీరిన, అనారోగ్యానికి గురైన కార్మికునికి రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు ఇవ్వాలని. వారి కుటుంబంలోని వారసులకు అదే ఉద్యోగం కల్పించాలన్నారు. ఆదివారాలు, పండుగ సెలవులు, 8 గంటల పని దినాన్ని అమలు చేయాలని. దీన్ని వాటర్ వర్క్ కార్మికులకు కూడా వర్తింపజేయాలన్నారు. ధర్నా అనంతరం అదనపు కలెక్టర్కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్, దీపక్, బాన్సువాడ అధ్యక్షులు రాజు, సాయిలు,తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బోకే జ్యోతి విజయ్,ఎల్ బుధవ్వ, నరసవ్వ, కందారం, రాజమణి, బాన్సువాడ, మున్సిపల్ నాయకులు రాజు, సాయిలు,కృష్ణ, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి డ్రగ్స్ నిర్మూలన మన అందరి బాధ్యత

- చేయి చేయి కలుపుదాం గంజాయిని నిర్మూలిద్దాం
- సీఐ సుబ్బారెడ్డి



**సుల్తానాబాద్,జూన్ 26 (జనంసాక్షి) :** అతి భయంకరమైన గంజాయి డ్రగ్స్ వంటి మారకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు బాధ్యతగా పాటు పడాల్సినఅవసరం ఉందని సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి సూచించారు. బుధవారం గంజాయి డ్రగ్స్ నిర్మూలనకు స్థానిక పోలీస్ కార్యాలయం నుండి విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించి డ్రగ్స్ నిర్మూలనకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మున్సిపల్ పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. గంజాయి డ్రగ్స్ అతి ప్రమాదకరం అయినా వాటి వల్ల జరిగే అనర్థాలను యువతను చైతన్యం చేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఒక నిండు ప్రాణం బలి అవుతుందంటే చూసి నిర్లక్ష్యం చేస్తే ఇంకా ఎన్నో ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయని, గంజాయి డ్రగ్స్ వంటి వాటిపై పోలీసులు డేగ కన్నుతో వ్యవహరిస్తారని, గంజాయి డ్రగ్స్ ఎవరు విక్రయించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. గంజాయి నిర్మూలనకు మేధావులు ప్రజాస్వామ్యవాదులు ప్రజా సంఘాలు ముందుకు వచ్చి వాటిని నిర్మూలించేంతవరకు కృషి చేయాలని సిఐ సుబ్బారెడ్డి ఎస్ఐ శ్రావణ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు మజారుద్దీన్, హనుమంతరావు తో పాటు పోలీస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడా పాఠశాల ప్రవేశానికి మండల స్థాయి ఎంపిక



**సుల్తానాబాద్,జూన్ 26(జనంసాక్షి) :** క్రీడా పాఠశాలలు హకీంపేట-కరీంనగర్- ఆదిలాబాద్) లో 2024-25 సంవత్సరానికి గాను నాలుగవ తరగతిలో ప్రవేశానికి ఈరోజు సుల్తానాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఎంపిక పోటీలు మండల విద్యాధికారిసురేందర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు టి.దివాకర్ రత్నాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి క్రీడల ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ఈ ఎంపిక పోటీలలో మండలంలోని వివిధ పాఠశాలల నుండి 25 మంది విద్యార్థులు పాల్గొనగా ఐదుగురు విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక కాబడ్డారు. ఈ పోటీలలో ఎంపికైన విద్యార్థులు 29వ తేదీన పెద్దపల్లిలో జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారు.ఈ కార్యక్రమంలో నూతనంగా పదోన్నతి పై వచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీవాణి, ఆసియా బేగం, తాంద్రప్రణయ్, .వెంకటేష్ లను సుల్తానాబాద్ మండల ఎస్ జి ఎఫ్, స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రమేష్ పీడీలు సంధ్య, శ్రీవాణి, ఆసియాబేగం, ప్రణయ్, వెంకటేష్,సిఆర్పి సదానందం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ర్యాలీ

**సుల్తానాబాద్,జూన్ 26(జనంసాక్షి) :** గంజాయి డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని లు భారీ ర్యాలీ నిర్వహించి గంజాయి డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్ల కార్డులు పట్టుకొని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వ్యాసరచన ఉపన్యాసం పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. సందర్భంగా ప్రిన్సిపాల్ ఎండి మెహరాజ్ మాట్లాడుతూ అతి ప్రాణాంతకమైన డ్రగ్స్ గంజాయి నియంత్రించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని స్పష్టం చేశారు. గంజాయి డ్రగ్స్ కు అలవాటపడి ఎంతో మంది యువత విద్యార్థులు తమ ప్రాణాలను వదులుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థినులు పురవీధుల గుండా నినాదాలు చేస్తూ ప్రజల్ని చైతన్య చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ప్రభాకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిషేధం పై ప్రజలకు అవగాహన



**ఆర్మూర్,జూన్ 26 ( జనం సాక్షి) :** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని బుధవారపు సంతలో కూరగాయలు విక్రయించే వారికి ప్లాస్టిక్ నిషేధం పై మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అవగాహన చేపట్టారు. మోప్మా ఆధ్వర్యంలో తయారుచేసిన జూటు బ్యాగులను మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య అయ్యప్ప శ్రీనివాస్, కమిషనర్ రాజు, కౌన్సిలర్ రంగన్న ల చేతుల మీదుగా కూరగాయల విక్రయించే వారికి, ప్రజలకు అందించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తు తాయని,బట్ట సంచులు, జూటు బ్యాగులు వాడి పర్యావరణాన్ని కాపాడాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆకుల రాము, గంగమోహన్ చక్రు,డార్లింగ్ రమేష్,సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, పర్యావరణ ఇంజనీర్ పూర్ణమౌళి,మెప్మా టిఎంసి ఉదయశ్రీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## “అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ , అక్రమ రవాణా



**ముస్తాబాద్ జోన్ 26( జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ సదన్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ ర్యాలీలో పట్టణంలోని వివిధ విద్యాసంస్థల విద్యార్థులు, ఉపాధ్యాయులు జిల్లాలోని అన్ని శాఖల అధికారులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. పట్టణ కేంద్రంలోని గురుకుల పాఠశాల కళాశాలల డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేసిన అనంతరం స్థానిక అంబేద్కర్ చౌక్, మీదుగా విద్యార్థులు అధిక సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూలర్ సిఐ సదర్ కుమార్ మాట్లాడుతూ డ్రగ్స్ విషయంలో స్టూడెంట్స్ కి అవగాహన ఇస్తే వారు ఇంకా ముందుకు తీసుకుపోతారని, మండల్ పోలీస్ స్టేషన్లో ర్యాలీ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశామని, డ్రగ్స్, గంజాయి మత్తు పదార్థాలకు బానిస అయినటువంటి వారిని అదుపులోకి తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో ఒక డ్రగ్స్ మేళ ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశామని, ఇటువంటి వాటికిబానిసైనటువంటి వారు ఎవరైనా ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని డ్రగ్స్ బారి నుండి అటువంటివారిని పోలీసులు అండగా ఉండి కాపాడతారని రూరల్ సిఐ సదన్ కుమార్ తెలిపారు.

## పాడి కౌశిక్ రెడ్డి అబద్దాలకోరు బీసీలతో పెట్టుకోకు ఎంపీటీసీ గుండెల్లి నివాస్ గౌడ్

**ముస్తాబాద్ జూన్ 26 (జనం సాక్షి)**ఖబర్దార్ పాడి కౌశిక్ రెడ్డి కేటీఆర్ కెసిఆర్, మెప్పు పొందడం కోసం ఇలాంటి ఆరోపణ చేస్తున్నారు అన్నాడు ముస్తాబాద్ ఎంపీటీసీ గుండెల శ్రీనివాస్ గౌడ్ ఆయన మాట్లాడుతూ, బడుగు, బలహీన వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న పొన్నం ప్రభాకర్ పైన అసత్య ఆరోపణలు చేస్తున్న నిన్ను వదిలిపెట్టేది లేదు.కేంద్ర పర్యావరణ శాఖ మార్గదర్శకాల మేరకే ఫ్లైయాష్ తరలింపు జరుగుతుంది .సమాజంలో బడుగు బలహీన వర్గాల నాయకులు ఎదుగుతుంటే బిఆర్ఎస్ నేతలు చూసిఓర్వలేక,అనేక,కుట్రలుచేస్తున్నారు.అక్రమ ఇసుక రవాణాలో భాగంగా నెరేళ్ళ గ్రామంలో మీ పార్టీ చేసిన అరాచకం ఈ తెలంగాణ సమాజం ఎప్పటికి మరవదు. రామగుండం ఎన్టిపిసి లో ఉత్పత్తి అయిన ఫ్లైయాష్ మరియు బాటమ్ యాష్ 100% ఇతర ప్రజా వినియోగ అవసరాల కోసం బయటకి తరలించడానికి కేంద్ర పర్యావరణ శాఖ మార్గదర్శకాలు జారీ చేసింది, దీనిని టెండర్ల ద్వారా ఉచితంగా సప్లై చేయడం జరుగుతుంది దీని తరలింపు ఎన్టిపిసి మాత్రమే చూసుకుంటుంది. గత బి.ఆర్.ఎస్ పాలనలో జరిగిన అక్రమ ఇసుక తరలింపు



నిలిపివేయాలని గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు ఇవ్వడం, ఇసుక మాఫియాను అరికట్టడంలో విఫలమైన సంబంధిత శాఖలు గోదావరి రివర్ మేనేజ్మెంట్ కు 25 కోట్ల రూపాయలు చెల్లించాలని మూడు శాఖలకు జరిమానా విధించిన విషయాన్ని ఆధారాలతో సహా నిరూపించడం జరిగింది. ఈ తీర్పు అనంతరం నియోజకవర్గంలో ఇసుక తరలింపు నిలిపి వేయడంతో అవినీతి సొమ్ముకు అలవాటు పడిన కౌశిక్ రెడ్డి, అక్రమ ఆదాయం ఆగిపోవడంతో అక్కసుతో, ప్రజాధనాన్ని కాపాడాలని సమర్ధవంతమైన పరిపాలన నిర్వహిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని రాజకీయంగా ఎదుర్కోలేకవారిపైన బురదజల్లే ప్రయత్నంలో భాగంగానే కౌశిక్ రెడ్డి నిరాధార ఆరోపణలు చేయడం జరిగింది. ఫ్లైయాష్ ఓవర్ లోడ్ విషయంలో ఎన్టిపిసి మార్గదర్శకాల మేరకే లారీలలో తరలిస్తున్నామని, ఓవర్ లోడ్ తో వెళ్లడం వల్ల లారీలు టైర్లు పంచరవడం ప్రమాదం జరగడం వంటి పరిస్థితులు ఉంటాయని లారీ యజమానులు స్పష్టం చేయడం జరిగింది.నీ నియోజకవర్గంలో నువ్వు ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు వీణవంక జమ్మికుంట హుజూరాబాద్ మండలాలలో కాంట్రాక్టర్లతో అభివృద్ధి పనులు చేయించుకొని ముడుపులు ఇస్తే తప్ప బిల్లులు ఇవ్వలేమని వారిని ఎంతటి ఇబ్బందులకు గురిచేసావో నీ హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రజలందరికీ తెలుసు. అలాంటి నువ్వు మా పొన్నం ప్రభాకర్ అన్నను విమర్శించడం సిగ్గుమాలిన చర్య. ఇంకోసారి మా మంత్రి పొన్నం ప్రభాకర్ గారి పైన గాని, కాంగ్రెస్ ప్రభుత్వం పైన గాని నిరాధార ఆరోపణలు, అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని, తగిన రీతిలో నీకు బుద్ధి చెప్పి తీరుతామని హెచ్చరించారు ఎంపిటిసి గుండెల శ్రీనివాస్

## పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు పటిష్ట చర్యలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- ప్రతి రోజు చెత్త సేకరణ జరిగేలా కార్యాచరణ రూపకల్పన
- పాఠశాల అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి
- మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించాలి
- రామగుండం కార్పోరేషన్ పరిధిలో పారిశుద్ధ్యం



**గోదావరిఖని, జూన్ 26, (జనంసాక్షి) :** రామగుండం పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగు పరిచేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో రామగుండం కార్పోరేషన్ పరిధిలో పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులు, మెప్మా కార్యకలాపాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి సంభందిత అధికారులతో సమీక్షించారు.మున్సిపల్ కార్పొరేషన్ లో పారిశుధ్య నిర్వహణ, చెత్త సేకరణ, అందుబాటు లో ఉన్న ఆటోల సంఖ్య, తదితర అంశాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ప్రతిరోజు రామగుండం కార్పొరేషన్ పరిధిలో చెత్త సేకరణకు కార్యాచరణ సిద్ధం చేయాలని,దీనికి అవసరమైన మేర వాహనాలు, సిబ్బందిని సమకూర్చుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ కు సూచించారు .పట్టణంలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, పట్టణంలో జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలు, మార్కెట్ లను శుభ్రం చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.



పట్టణంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సింగిల్ యూసెజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించాలని అన్నారు.రామగుండం కార్పొరేషన్ ఆదాయం పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని, వంద శాతం ఆస్తి పన్ను వసూలు, ఇతర ఆదాయం సమకూర్చుకోవడానికి చర్యలు చేపట్టాలని అన్నారు. రామగుండం పట్టణంలో ప్రతిపాదించిన అభివృద్ధి పనులు, వాటి పురోగతి వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, ప్రాధాన్యత ప్రకారం పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.అనంతరం రామగుండం పట్టణంలో ఉన్న మెప్మా అధికారులు, మహిళా సంఘాలతో కలెక్టర్ సమావేశమై అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన పనుల వివరాలు తెలుసుకొని, పట్టణంలో పాఠశాల అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని అన్నారు.రాబోయే నెల రోజుల వ్యవధిలో పాఠశాల పెయింటింగ్ బృందాలు పట్టణానికి చేరుకుంటాయని, పాఠశాలల్లో అభివృద్ధి పనులు పూర్తిచేసి పెయింటింగ్ వేయడానికి సన్నద్ధం చేయాలని, అవసరమైన చోట అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు సంబంధిత అధికారులను సంప్రదించి పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.రామగుండం పట్టణంలో రైల్వే స్టేషన్,బస్ స్టేషన్, ప్రభుత్వ ఆసుపత్రి, ఇతర జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో మహిళా సంఘాల ద్వారా మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని, బ్యాంకర్లను సంప్రదించి బ్యాంకు లింకేజీ ద్వారా క్యాంటిన్లు త్వరగా ప్రారంభమయ్యేలా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో రామగుండం మేయర్ డాక్టర్ బి.అనిల్కుమార్, రామగుండం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి అవార్డుకు ఎంపికైన సీనియర్ పాత్రికేయుడు జబ్బార్ఖాన్

## నేడు మంత్రి శ్రీధర్బాబుచే అవార్డు ప్రధానం



**రామగిరి, జూన్ 26, (జనంసాక్షి) :**కమాన్ పూర్ సీనియర్ పాత్రికేయుడు జబ్బార్ ఖాన్ స్ఫూర్తి అవార్డుకు ఎంపికయ్యారు. గురువారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో జరిగే కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ శాసనసభ భారీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చేతుల మీదుగా అవార్డు అంద ుకోనున్నట్లు వసుంధర విజ్ఞానమండలి వికాస మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు అవార్డుల సభ అధ్యక్షుడు మధుకర్ వైద్యుల తెలిపారు. కాగా జబ్బార్ ఖాన్ గత 30 సంవత్సరాలుగా పత్రిక రంగంలో ఉండి ప్రజలకు అధికారులకు ప్రజా ప్రతినిధులకు వారధిగా ఉండి వార్తలు రాయడం జరిగిందని పేర్కొన్నారు. దీంతో ఆయనను స్ఫూర్తి అవార్డుకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.

# అన్నం పెట్టె రైతులకు సున్నం పెడుతున్న పాలకులు

### సిపిఐ(ఎంఎల్ )నాయకులు కె విశ్వనాథ్




**రామగుండం, జూన్ 26, (జనంసాక్షి) :**నాటి నుండి నేటివరకు వ్యవసాయ రంగాన్ని సంక్షోబంలోకి నేడుతున్న పాలకులు. అన్నం పెట్టె రైతులకు సున్నం పెడుతున్నారని.సిపిఐ (ఎం ఎల్ ) న్యూ డెమోక్రసి (చంద్రన్న వర్గం ). కె విశ్వనాద్ అన్నారు. బుధవారం అంతర్గం మండల కేంద్రంలో ఈ నెల 30న. మహబూబాబాద్ పట్టణంలో జరగనున్న అఖిల భారత రైతుకూలి సంఘం (ఏఐకేఎంఎస్ ) రాష్ట్ర జనరల్ కౌన్సిల్ కు చెందిన గోడ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. రైతు సంక్షేమ పథకాలు పాలకుల హామీలకే పరిమితం అవుతున్నాయని. ప్రధాని నరేంద్ర మోడీ చేసిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసారు.రైతులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవాలంబిస్తున్న విధానపై విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు ఎల్ బీమన్న. ఐఎఫ్టియు నాయకులు దాముక లచ్చన్న. తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలల బంధు విజయవంతం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 26 (జనం సాక్షి)** ఏబీవీపీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన బంధు విజయవంతమైంది ఈ సందర్భంగా ఏబీవీపీ కామారెడ్డి జిల్లా కన్వీనర్ రోహిత్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల అక్రమ ఫీజులను అరికట్టే ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని ఖాళీగా ఉన్నటు వంటి ఉపాధ్యాయ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని ప్రైవేటు పాఠశాలలో 25 శాతం పేద విద్యార్థులకు సీట్లు కేటాయించాలని, అటెండర్లను,స్కావెంజర్లను, నియమించాలని, పర్మిషన్లు లేకుండా నడుస్తున్నటువంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలనిఇకనైనా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని విద్యార్థులకు న్యాయం చేకూరే విధంగా విద్యావ్యవస్థను పట్టించుకోవాలని లేనియెడల గత ప్రభుత్వానికి పట్టిన దుస్థితి ఈ ప్రభుత్వానికి కూడా పట్టిస్తామని హెచ్చరించారు.

## మాదక ద్రవ్యాలకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలిబోధన్ ఎసిపి శ్రీనివాస్

**బోధన్, జూన్ 26 ( జనంసాక్షి ) :** విద్యార్థులు మాదక ద్రవ్యాలకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని బోధన్ ఏసిపి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం అంతర్జాతీయ మత్తు పదార్థాల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బోధన్ అంబేద్కర్ చౌరస్తాలో మాట్లాడుతూ, జిల్లా కమిషనర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంను చేపట్టడం జరిగిందన్నారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని సూచించారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు, సీఐ సంద్ర వీరయ్య, రూరల్ సీఐ నరేష్, రుద్రూర్ సీఐ ఆయేష్ రెడ్డి, ఎడపల్లి ఎఎస్సై ఇలియాస్, విద్యావికాస్ శ్రీనివాసరావు, విజయసాయ ఐఆర్ చక్రవర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాగ్దేవి పాఠశాల యాజమాన్యం

### అధిక ఫీజు వసూల్ పై ఎంఈఓ కు ఫిర్యాదు



**ఎడపల్లి, జూన్ 26 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండల కేంద్రంలోని వాగ్దేవి పాఠశాలకు చెందిన కరస్పాండెంట్ స్కూల్ అధిక ఫీజు వసూల్ పై విద్యార్థుల తల్లిదండ్రులు బుధవారం ఎంఈఓ రామారావుకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన మల్కయ్య తన ఇద్దరు పిల్లలను స్థానికంగా వాగ్దేవి పాఠశాలలో నర్సరీ నుండి ఐదవ తరగతి వరకు చదివించి స్కూల్ ఫీజు చెల్లించాడు. పై తరగతిలకు చదివించడానికి ఆర్థిక స్తోమత లేక ప్రభుత్వ స్కూలులో చదివిస్తానని టిసి, బోనఫైడ్ ఇవ్వాలని కోరాడు. సదరు కరస్పాండెంట్ కరోనా కాలంనాటి ఫీజు ?7500 చెల్లిస్తేనే టిసి, బోనఫైడ్ ఇస్తానని తెలిపారని, దీనిపై ఎంఈఓ న్యాయం చేయాలని కోరారు స్పందించిన ఎంఈఓ రామారావు ఏదైనా ప్రైవేట్ పాఠశాల స్కూల్ యాజమాన్యం అధిక ఫీజు వసూలు చేసినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు అనంతరం ఫిర్యాదును పరిశీలించి కరస్పాండెంట్ తో మాట్లాడి టిసి, బోనఫైడ్ ఇప్పిస్తానని బాధితులకు భరోసా ఇచ్చారు.

## జీడీకే.1 అండ్ 3 గనుల్లో యస్.డి.యల్. యంత్రాలు ప్రారంభం

## ఆర్‌జీ-1 జీఎం చింతల శ్రీనివాసు



**గోదావరిఖని, జూన్ 26, (జనంసాక్షి)** సింగరేణి జీడీకే.1 అండ్ 3వ గనుల్లో ఆరు (6) నూతన యస్.డి.యల్. యంత్రాలను జీఎం చింతల శ్రీనివాసు బుధవారం ప్రారంభించారు.అధికారులు, యూనియన్ నాయకులు హాజరయ్యారు. ముందుగా 6 నూతన యస్.డి.యల్ యంత్రాలకు కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం భూగర్భ గనిలోకి ప్రవేశపెట్టారు.ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ గతంలో ఉన్న జిడికె 1,3 ఇంక్లైన్‌లోని యంత్రాలు వాటి యొక్క లైఫ్ టైం (జీవితకాలం) ముగిసినందున నూతన యస్.డి.యల్ యంత్రాలను ఒక్కొక్కటి సుమారు 60 లక్షల రూపాయలతో మొత్తం 3 కోట్లపై చిలుకు వ్యయం గల వాటిని s ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జియం రాంమోహన్, ఏరియా ఇంజనీర్ డి.వెంకటేశ్వర్ రావు, ఏజంట్ బి.సైదులు, ఎజియం పర్సనల్ సిహెచ్ లక్ష్మీనారాయణ, ఏరియా రక్షణ అధికారి బైద్య, యస్.ఓ.యమ్ రమేష్, పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, సీనియర్ పివో శ్రావణ్ కుమార్ గుర్తింపు సంఘం ఏఐటియుసి డిప్యూటి జనరల్ సెక్రటరి మడ్డి ఎల్లయ్య, బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం, నాయకులు, స్వామి, జాయింట్ సెక్రటరి రంగు శ్రీను, ఏరియా సర్వే అధికారి, ప్రభాకర్, పిట్ సెక్రెటరి మానాల శ్రీనివాస్, రాజయ్య తదిరరులు పాల్గొన్నారు.

## సాదా సీదాగా సాగిన ఆలయ ఉద్యోగుల సమావేశం

### పూర్తిస్థాయి ఉద్యోగులు గైరాజరూ



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 26 (జనంసాక్షి) .**వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో పనిచేసే ఆలయ ఉద్యోగుల సంఘం సమావేశము బుధవారము అధ్యక్షులు హరికిషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఉద్యోగుల సంఘంలో ఉన్న పై స్థాయి, కిందిస్థాయి ఉద్యోగులు హాజరు కాకపోవడంతో సాదాసీదాగా సమావేశం జరిగినట్లు తెలుస్తుంది. ఇటీవల కాలంలో ఆలయ ఉద్యోగులపై ఆలయ ఈవోకు ఆకాశ రామన్న పేరుతో ఫిర్యాదులు రావడంతో, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఉద్యోగులపై పలు పత్రికల్లో వార్తలు రావడం ఇది సరైన పద్ధతి కాదని ఉద్యోగుల మధ్య సఖ్యత లేకపోతే ఇలాంటి వదంతులు వస్తున్నాయని వెంటనే దీనిపై చర్యలు తీసుకోవాలని ఈవోను ఆదేశించగా ఉద్యోగులందరూ సమావేశం నిర్వహించుకున్నారు.ఈ సమావేశంలో సగం మందికి పైగా ఉద్యోగులు గైరాజర్ అయినట్లు తెలుస్తుంది. ఆకాశ రామన్న పేరుతో ఫిర్యాదులు రావడంతో ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నేడు పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు సమాచారం..

## ఎడపల్లి సంత వేలం ఈనెల 28కి వాయిదా

**ఎడపల్లి, జూన్ 26 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండల కేంద్రంలో ప్రతీ వారం నిర్వహించే సంత వేలం అధికారుల అంచనాకు తక్కువ ఆదాయం నమోదు కావడంతో ఈనెల 28 వాయిదా వేసినట్లు మేడిపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజు గౌడ్ స్పష్టం చేశారు. బుధవారం ఎడపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఎడపల్లి సంత వేళలో మజర్, రతన్ అనే వ్యాపారస్తులు వేలంలో పాల్గొన్నారు. అయితే వీరిద్దరూ కేవలం రెండు లక్షల 50 వేల వరకు మాత్రమే సంత వేలం పాట పాడడంతో పంచాయతీ కార్యాలయంకు నిబంధనల ప్రకారం వచ్చే ఆదాయానికి తక్కువగా వేలం పాడడంతో గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజు గౌడ్ వేలంను రద్దుచేసి ఈనెల 28వ తేదీన మరోసారి ఎడపల్లి సొంత వేలంలో నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ వేలంలో గ్రామ కార్యదర్శి నాగరాజు గడ్ తో పాటు బోధన్ డివిజనల్ పంచాయతీ అధికారి పి సాయిబాబా, మండల పరిషత్ అధికారి రవి ప్రకాష్ రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది దత్తు తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగంపై అవగాహన పెంచుకోవాలి



**గోదావరిఖని, జూన్ 26, (జనంసాక్షి) :**రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలను ప్రతి భారతీయుడు తెలుసుకోవాలని సింగరేణి రెస్క్యూ జనరల్ మేనేజర్ శనగ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బుధవారం ఎన్టీపీసీలో స్మార్ట్ టీం ఆధ్వర్యంలో జరిగిన సమా వేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సహజ సంపద ప్రతి ఒక్కరికి సమానంగా లభించాలని, ఆకలి, పేదరికం,వివక్ష లేకుండా ప్రజలందరూ జీవించాలని అంబేద్కర్ ఆకాంక్షించినట్లు ఆయన పేర్కొన్నారు. అసమానతలను రూపుమాపడానికి రాజకీయ అధికారం కాకుండా రాజ్యాధికారం కోసం పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన స్వేచ్ఛ, సమానత అందరికీ లభించేలాగా పాలకులు కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.ప్రజలను కులమతాలుగా విభజించి విద్వేషాన్ని కల్పించడం తప్పుడు పద్ధతిగా ఆయన పేర్కొన్నారు. అనంతరం ఈ నెలలో పదవీ విరమణ చేయనున్న జనరల్ మేనేజర్ వెంకటేశ్వర్లును సభికులు ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో వివిధ కార్మిక సంఘాలు, స్వచ్ఛంద సంఘాల నాయకులు ముక్క సుదర్శన్, మాదాసి రామమూర్తి, కాసర్ల వెంకటస్వామి, పులి మోహన్, డిటిఎఫ్ శ్యామ్, అందుగుల రాజేశం, లక్ష్మణ్, రాజు, అంజయ్య, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## యువ పారిశ్రామికవేత్తకు 'స్ఫూర్తి' పురస్కారం

### శ్రీఅక్షర గ్రూప్స్ చైర్మన్ కుమార్‌కు సన్మానం

**గోదావరిఖని, జూన్ 26, (జనంసాక్షి) :**యువ పారిశ్రామికవేత్తకు స్ఫూర్తి పురస్కారం.. శ్రీఅక్షర గ్రూప్స్ చైర్మన్..కేకే క్యాపిటల్స్ ఇన్వెస్ట్మెంట్స్ అధినేత కోట కుమార్‌కు స్ఫూర్తి పురస్కారం లభించింది.అక్షర స్కూల్స్, రియల్ ఎస్టేట్ వ్యాపారం, కేకే క్యాపిటల్స్, వైజాగ్,దుబాయ్‌లో వ్యాపార, విద్యా అంచలంచెలుగా ఎదుగుతూ వస్తున్నారు.వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్న కుమార్‌ను వసుంధర విజ్ఞాన వికాస మండలి 31వ వార్షికోత్సవం సందర్భంగా స్ఫూర్తి అవార్డుతో ఘనంగా సన్మానించారు.వసుంధర విజ్ఞాన వికాస మండలి అధ్యక్షుడు మధుకర్ వైద్యుల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, వేద కుమార్, జక్కుల దామోదర్, శంకర్, కవులు, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ-3 ఏరియాలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏరియా ఇంజనీర్



**యైటీంక్లయిన్ కాలని జూన్ 26 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-3 ఏరియా ఇంజనీర్‌గా పదవి భాద్యతలు స్వీకరించిన డీజీఎం వైవీ శేఖర్ బాబు ఘనంగా ఆహ్వానం పలికి జీఎం ఎన్. సుధాకర్‌రావు, ప్రాజెక్టు అధికారి ఎన్. రాధాకృష్ణలు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. బుధవారం ఓసీపీ-1 సీహెచ్‌పీ నందు ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ... ఏరియా ఇంజనీర్‌గా పదోన్నతి పొంది బదిలీ పై రావడం ఎంతో సంతోకరమన్నారు. ఏరియా ఇంజనీర్ తన బాధ్యతలను సమర్ధవంతగా నిర్వహించాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో డీజీఎం(ఇఅండ్ఎమం) కాశి విశ్వేశ్వర రావు, ఎస్ఈలు శివ శంకరన్, అరవింద్, సాయికృష్ణలు పాల్గొన్నారు.

## శేష జీవితాన్ని ఆనందమయంతో గడుపాలి

### జీఎం ఎన్. సుధాకర్ రావు



**యైటీంక్లయిన్ కాలని జూన్ 26 (జనంసాక్షి) :** పదవి విరమణ ఆనంతరం కుటుంబ సభ్యులతో కలిసి శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడుపాలని జీఎం ఎన్. సుధాకర్ ఆకాంక్షించారు. బుధవారం ఓసీపీ-1 పీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జీఎం ముఖ్య అతిధిగా పాల్గొని ఆయనను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేసి మాట్లాడారు. సింగరేణి సంస్థలో సుమారు 36 సంవత్సరాలపాటు జిఎం (ఇఅండ్ఎం) నవీన్ కుమార్ వివిధ ఏరియాలలో వివిధ హోదాలలో ఎంతో నిబద్దతతో విధులు నిర్వహించారని తెలిపారు. అలాగే ఓసి1 సిఎచ్‌పిలో దాదాపు 13 సంవత్సరాలు పని చేసి ఈ నెల 30న పదవి విరమణ పొందుతున్నారని తెలిపారు. చిరునవ్వుతో తోటి అధికారులతో,ఉద్యోగులతో సత్సంబంధాలు కలిగి పని చేశారని, తనదైన ముద్రతో పని చేసి అంకితభావంతో అందరి మన్ననలను పొందారని కొనియాడారు. ఆయన వారి కుటుంబ సభ్యులతో వారి శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్. రాధా కృష్ణ, డిజిఎం కాశి విశ్వేశ్వర రావు, ఎస్ఈలు శివ శంకరన్, అరవింద్, సురేష్ కుమార్, సంక్షేమాధికారి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.